ఆంధ్రప్రభ

బుధవారం 30, జులై 2014




సమావేశంలో మాట్లాడుతున్న మెడికో అబ్రాడ్ సంస్థ ప్రతినిధి వీఆర్ రామ్

# బెలారస్‌లో ఎంబీబీఎస్ చేయండి

## మెడికో అబ్రాడ్ సంస్థ ప్రతినిధి వీఆర్ రామ్

**రాజమండ్రి, కెఎన్ఎన్ ప్రతినిధి:** అత్యున్నత నాణ్యాతాప్రమాణాలతో, అందుబాటు ఫీజులతో యూరప్‌లోని బెలారూస్ దేశంలో ఎంబిబిఎస్ చేసే అవకాశం ఉందని తల్లిదండ్రులు, విద్యార్థులు గమనించాలని హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న మెడికో అబ్రాడ్ సంస్థ ప్రతినిధి వి.ఆర్.రామ్ తెలిపారు. డాక్టర్ కావాలనే కలను నిజం చేసుకునేందుకు ఇక్కడ చదవాలన్నారు. విదేశాలకు తమ పిల్లలను పంపించాలనుకునే తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మంగళవారం ఆనంద్ రీజెన్సీ సెనెట్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పూర్తి భద్రత, ఉత్తమ ప్రమాణాలతో వైద్య విద్య సౌకర్యాలు ఇక్కడ ఉన్నాయన్నారు. మన దేశ విద్యార్థులకు ఇదొక చక్కటి అవకాశమన్నారు. వైద్య విద్య నేర్పడంలో ఐదారు దశాబ్దాలు అనుభవం కలిగిన బెలారూస్ మెడికల్ యూనివర్సిటీలు వైద్య విద్య బోధనలో తమ ప్రత్యేకతను చాటుకున్నాయన్నారు. అత్యాధునిక వైద్య పరికరాలు, లేబోరేటరీలు, హాస్పిటల్స్ ఉన్నాయన్నారు. ప్రభుత్వ పర్యవేక్షణలోని ఈ యూనివర్సిటీలు పూర్తి భరోసా ఇస్తాయని రామ్ తెలిపారు. బెలారూస్ యూనివర్సిటీ వైస్ డీన్ ఎలినా బెల్యా కోవా , అబ్దుల్ సయ్యద్ తదితరులు విలేకర్ల సమావేశంలో పాల్గొన్నారు.